క్లుప్తంగా

వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ



వృద్ధులకు కళ్లద్దాలు అందజేస్తున్న నాగభూషణం రెడ్డి

సోమల: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పొదలగుంటపల్లె సచివాలయ పరిధిలో గురువారం మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైద్యసిబ్బంది వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమైన 122 మందికి కళ్లద్దాలు ఉచితంగా అందజేసినట్లు సోమల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జయసింహ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాం, సీహెచ్ఓ అమరనాథ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడు మృతి



బాలకృష్ణారెడ్డి (ఫైల్)

రొంపిచెర్ల: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి(72) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. మండలంలోని చెంచెంరెడ్డిగారిపల్లెకు చెందిన ఆయన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం గుండెపోటుకు గురవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తొలుత తిరుపతికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. శుక్రవారం చెంచెంరెడ్డిగారిపల్లెలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వైఎస్సార్ బీమా సాయం పంపిణీ

బైరెడ్డిపల్లె : మండలంలోని కొత్తయిండ్లుకు చెందిన సుబ్రమణ్యం అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఇది తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నేత శంకర్‌రెడ్డి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10వేలను తక్షణ సాయం అందజేశారు. మిగతా రూ.90వేలు త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

విశ్రాంత ఎంఈఓ మృతి



మునిరత్నం(ఫైల్)

సోమల: మండల కేంద్రంలోని దిడ్డివారిపల్లెకు చెందిన విశ్రాంత ఎంఈఓ గోపతి మునిరత్నం హఠాన్మరణం చెందారు. ఎంపీపీ ఈశ్వరయ్య, జెడ్పీటీసీ అమాస కుసుమ, ఏఎంసీ చైర్‌పర్సన్ అరుణమ్మ, ఎంఈఓలు శివరత్నమ్మ, శ్రీరాములు, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీసీకే ప్రసాద్, మండల గౌరవాధ్యక్షుడు లక్ష్మీపతి, అధ్యక్షుడు రమణ,ఎస్టీయూ అధ్యక్షుడు శివరామయ్య, చెన్నకేశవులు, రమణయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

ఎంపీడీఓగా శివశంకర్

రామకుప్పం: ఎంపీడీఓగా శివశంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేసిన రాధాకృష్ణ యథావిధిగా ఈఓ ఆర్డీగా కొనసాగనున్నారు. ఎంపీడీఓను ఎంపీపీ సుబమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కలిసి సన్మానించారు.

పోషణ మాసోత్సవాలు



పలమనేరు: స్థానిక కొత్తపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అవసరమైన పోషకాలు చౌకగా దొరికే పలు కూరగాయలు, పండ్ల నుంచి లభిస్తుందన్నారు. అనంతరం కూరగాయలు, పండ్ల, ప్రదర్శన ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు హయాత్, 'మెప్మా' ఉమేష్ జాదవ్, సూపర్‌వైజర్ నజ్మాషేక్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దూడను చంపిన చిరుత?

రొంపిచెర్ల: మండలంలోని పెద్దమల్లెల పంచాయతీ అటవీ సరిహద్దు గ్రామమైన ఎగువ పాళ్యంలో దూడపై దాడి చేసి చిరుత పులి చంపి వేసింది. గ్రామానికి చెందిన మురళి బుధవారం రాత్రి యథావిధిగా ఇంటి పక్కనే ఆవులను కట్టేశారు. గురువారం ఉదయం చూడగా దూడ చనిపోయి ఉంది. ఆనవాళ్లను బట్టి చిరుత పులి చంపి మాంసం తినేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై అటవీశాఖ సిబ్బందికి సమాచారమిచ్చారు. చిరుత లేదా హైనా దాడి చేసి ఉంటుందని బీట్ ఆఫీసర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. చిరుత లేదా హైనా ఒకసారి రక్తం రుచి మరిగితే మళ్లీ దాడులకు వస్తాయని,రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దూడ కళేబరాన్ని పోస్టుమార్టం పంపుతామని, అనంతరం ఏ జంతువు దాడి చేసిందో తెలుస్తుందని పేర్కొన్నారు.

ఉత్తమ టీచర్‌కు సన్మానం

చౌడేపల్లె: ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత సుమిత్రను ఎస్టీయూ నేతలు గురువారం సన్మానించారు. ఎస్టీయూ మండలాధ్యక్షుడు లింగమూర్తి, హెచ్ఎం నాగరాజారెడ్డి ఆమె సేవలను ప్రస్తుతించారు. ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయుడు, రమణయ్య, సుబ్రమణ్యం, ప్రకాష్, ఆంజనేయులు ,పురుషోత్తం, రామకృష్ణ, శ్రీనివాసులు, భారతి, రమణ, బాలాజి, కవిత, తులసి పాల్గొన్నారు.

జగనన్న చేసిన మంచిని ఆశీర్వదించండి

- పేదల ఆర్థిక స్థితిలో మార్పు కోసమే సంక్షేమం
- ఎమ్మెల్సీ భరత్



లబ్ధిదారులకు బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: ప్రతి ఇంటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో చేసిన మంచిని ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు. గురువారం కుప్పం మున్సిపాలిటీ 17వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు.

ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలు

పట్టణం తపారాజ్ వీధి, నారాయణస్వామి వీధుల్లో ప్రధానంగా తాగునీరు సక్రమంగా రావడం లేదని మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కాలనీ గృహాలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన తాగునీరు, హౌసింగ్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతుల్లో మార్పు తెచ్చేందుకు సీఎం నవరత్న పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాలతో లక్షలాది కుటుంబాలు మేలు పొందాయన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న పిల్లలు అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలనే ధ్యేయంతో విద్యారంగానికి ప్రాధాన్యనిచ్చి, అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, నాడు–నేడు..మొదలైన వాటిని అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఫలితంగా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మారి, విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిందన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పిల్లలను బాగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ సత్తా చాటాలి





రొంపిచెర్ల : వాలీబాల్ ఆడుతున్న బాలికలు, ఖో–ఖో ఆడుతున్న బాలురు

రొంపిచెర్ల: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని ఎంఈఓ ఇందిర అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి ఆమె మాట్లాడారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపుతామని, అక్కడ విజయం సాధిస్తే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. అనంతరం అండర్–14, అండర్–17 విభాగాల్లో బాల బాలికలకు వేర్వేరుగా వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, ఖో–ఖో, త్రోబాల్, లాంగ్‌జంప్, హైజంప్ పోటీలను నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసులు, పీఈటీలు రంగారెడ్డి, సాజిద్‌బాషా, యర్రంరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..



రామకుప్పం : యోగాసనాలు వేస్తున్న క్రీడాకారిణులు

రామకుప్పం: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీల్లో రెండవ రోజు గురువారం బాలబాలికలకు ఖో–ఖో, యోగా, త్రోబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు వేర్వేరుగా నిర్వహించారు. మండల కో–ఆర్డినేటర్ మణి , మండలంలోని పీడీలు, పీఈటీలు, 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో వి.కోట మండలం ఫస్ట్

–జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



పింఛన్ల లబ్ధిదారులతో జెడ్పీ చైర్మన్, ప్రజాప్రతినిధులు

వి.కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి పనుల పరంగా వి.కోట మండలం పరుగులు తీస్తోందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఎంపీపీ యువరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి జెడ్పీ నిధులు రూ.12 కోట్లు మంజూరు చేశామన్నారు. జిల్లా అభివృద్ధిలో మండలం మొదటి స్థానంలో ఉందని, నాడు–నేడులో వి.కోట జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. నాడు–నేడు లో 100 పాఠశాలలు తెచ్చుకున్న ఘనత మండలానికే దక్కిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం శాఖలవారీగా అధికారులు ప్రగతిని నివేదించారు. తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీపీ మాట్లాడారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి, తమీమ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

స్థానిక దుర్గామాత ఆలయ ప్రాంగణంలో గురువారం నూతన పింఛన్లను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో కొత్తగా 807 మందికి పింఛన్లు మంజూరు చేశారని చెప్పారు. పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, సర్పంచులు శ్రీనప్ప, దామోదరం, పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

బస్టాండులో ఆగని బస్సులు



రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపిన బస్సులు

సదుం: మండల కేంద్రంలో ఉన్న బస్టాండులోకి వివిధ ఆర్టీసీ సర్వీసులు వెళ్లడం లేదు. ప్రధాన రహదారిపైనే నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్యతో తలెత్తడమే కాకుండా బస్టాండులో నిరీక్షిస్తున్న ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మహిళలు, వృద్ధులు బస్టాండు నుంచి వచ్చి, బస్సులు ఎక్కలేక అవస్థలు పడుతున్నారు. సమస్యను మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం మాత్రం శూన్యం. ఉన్నతాధికారులైనా దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

రామకుప్పం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ శివశంకర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్, జిల్లా స్థాయి, మండల అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు తెలియజేయవచ్చన్నారు.

కోలాహలంగా క్రీడా పోటీలు



టెన్నికాయిట్ పోటీలనుప్రారంభిస్తున్న ఎంఈఓలు

పలమనేరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలను ఎంఈఓలు లీలారాణి, బాలసుందరం ప్రారంభించారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో బాలబాలికలకు మూడు రోజుల పాటు పోటీలు నిర్వహిస్తామని, ఇక్కడ ప్రతిభ చాటిన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్టు చెప్పారు. వివిధ స్కూళ్ల పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విన్నర్స్, రన్నర్స్ జట్లు ఇవే

- త్రోబాల్ (సీనియర్ గర్ల్స్): విన్నర్స్ జెడ్పీ బాలికల హైస్కూలు, రన్నర్స్ ఉర్దూ పాఠశాల
- త్రోబాల్ (జూనియర్ గర్ల్స్): విన్నర్స్ బాలికోన్నత పాఠశాల, రన్నర్స్ గురుకుల పాఠశాల
- త్రోబాల్ (సీనియర్ బాయ్స్) : విన్నర్స్ జెడ్పీహెచ్ఎస్ బాలురు, రన్నర్స్ పెంగరగుంట
- త్రోబాల్ (జూనియర్స్) : విన్నర్స్ జెడ్పీహెచ్ఎస్ బాలురు, రన్నర్స్ దొడ్డిపల్లె హైస్కూలు
- బాల్‌బ్యాడ్మింటన్ (సీనియర్ గర్ల్స్): విన్నర్స్ జెడ్పీహెచ్ఎస్(పలమనేరు), రన్నర్స్ కొలమాసనపల్లె
- బాల్‌బ్యాడ్మింటన్ (జూనియర్స్) : విన్నర్స్ పలమనేరు, రన్నర్స్ పెంగరగుంట
- బాల్ బ్యాడ్మింటన్ (సీనియర్ బాయ్స్): విన్నర్స్ పలమనేరు, రన్నర్స్ ఎంపీ.కోటూరు
- బాల్ బ్యాడ్మింటన్ (జూనియర్స్) విన్నర్స్ పలమనేరు, రన్నర్స్ ఉర్దూ స్కూల్
- టెన్నికాయిట్ (సీనియర్ గర్ల్స్): విన్నర్స్ బాలికోన్నత పాఠశాల, రన్నర్స్ కొలమాసనపల్లె
- టెన్నికాయిట్ (జూనియర్ గర్ల్స్) : విన్నర్స్‌గా ఎం.కోటూరు, రన్నర్స్‌గా బయ్యప్పగారిపల్లె నిలిచాయి.



బాలబ్యాడ్మింటన్ పోటీల్లో బాలికల విన్నర్స్ జట్టు

'ఆరోగ్యశ్రీ'తో కార్పొరేట్ వైద్యం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా

పుంగనూరు: పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ వైద్యసేవలు అందించేందుకే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీపై అవగాహన సదస్సు కమిషనర్ నరసింహప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం అతిథిగా హాజరయ్యారు. చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి చిన్న జబ్బుకు కూడా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపచేసి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కోట్లాది రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయా వలంటీర్ల పరిధిలోని రోగులను గుర్తించి, వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు లేని వారికి సైతం కార్డులు తక్షణమే మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, కౌన్సిలర్ నరసింహులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' విజయవంతం చేయండి

రొంపిచెర్ల: ఈ నెల 16 నుంచి మండలంలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ అమరనాథ్, పీహెచ్‌సీ వైద్యులు దినేష్ కుమార్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సదుం: మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతానికి అందరూ కృషి చేయాలని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ డాక్టరు గిరీష కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆమె అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్, సర్పంచ్ ఉషారాణి, నాయకులు ధనుంజయరెడ్డి, శివారెడ్డి, తిమ్మారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, పుత్రాజు పాల్గొన్నారు.

గుడుపల్లె: పేదల ఇళ్ల వద్దకే వైద్యసేవలు అందించిన ఘనత జగనన్నదేనని ఎంపీపీ వరలక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణపై గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో కార్యదర్శులు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీతోపాటు జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి మాట్లాడారు. శుక్రవారం నుంచి ఈనెల 30వ తేది వరకు ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

కీలపల్లె రైతుల ధర్నా

గంగవరం: తమ భూములపై చేసిన రీసర్వేలో పలు అవకతవకలు చోటు చేసుకున్నాయని, మళ్లీ రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కీలపల్లె రైతులు ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ, రీసర్వే అనంతరం పొందిన పాసుపుస్తకాల్లో సర్వే నంబర్‌లోని విస్తీర్ణానికి సంబంధించి హెచ్చుతగ్గులుగా నమోదై ఉన్నాయని, అలాగే సెటిల్‌మెంట్ భూములు డీకేటి, గ్రామకంఠంగా చూపిస్తున్నాయని మండిపడ్డారు. బ్యాంకులో క్రాప్‌లోన్లు రెన్యువల్ చేసేందుకు అవసరమైన 1–బిలు సచివాలయాల్లో రావడం లేదని, రీసర్వే తప్పిదాలే దీనికి కారణమని నిరసించారు. దీనికి బాధ్యులైన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ అమర్‌నాథ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ధర్నాలో పంచాయతీ సర్పంచ్ రెడ్డెప్పరెడ్డి, రామక్రిష్టారెడ్డి, ఆదినారాయణరెడ్డి, లోకేష్, గోపాల్, రమేష్, చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కృష్ణుడి ఊరేగింపు

వి.కోట: మండలంలోని రామాపురంలో 9 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం శ్రీకృష్ణుని ప్రతిమను నృత్యాలు, కోలాటాల నడుమ ఘనంగా ఊరేగించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన్ను సన్మానించారు. ఎంపీపీ యువరాజు, ప్రబోధసేవా సమితి అధ్యక్షుడు అశోక్ బాబు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాగుల సాగుతో అధిక ఆదాయం

శాంతిపురం: గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్(జీఏపీ) విధానంలో సాగు చేసిన రాగులను విదేశాలకు ఎగుమతి చేసి రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి అప్పోజి చెప్పారు. సి.బండపల్లె వద్ద రైతు చలపతి పొలంలో గురువారం 'వైఎస్ఆర్ పొలంబడి' నిర్వహించారు. మిత్ర పురుగులు, విత్తన మోతాదు, విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ పద్ధతులను వివరించారు.

హిందీ కీ సమ్మాన్..దేశ్ కీ సమ్మాన్ హై



పలమనేరు : పెంగరగుంటలో హిందీ కవుల వేషధారణలో విద్యార్థులు



పెద్దపంజాణి : నాగిరెడ్డిపల్లె ఎంపీ యూపీ స్కూలులో..

పలమనేరు: "హిందీ దేశ్ కో ఏక్తా కే సూత్ర్ బాంధ్ తీ హై. హిందీ పఢ్‌నా ఔర్ పఢానా హమారా కర్తవ్య్ హై..హిందీ కీ సమ్మాన్..దేశ్ కీ సమ్మాన్ హై.." (జాతీయ సమైక్యతకు హిందీ భాష దోహదపడుతుంది. హిందీని చదవడం, చదివించడం మన కర్తవ్యం..హిందీని గౌరవించండి..దేశాన్ని గౌరవించండి) అని హిందీ టీచర్ కరీం అన్నారు. హిందీ భాషా దినోత్సవాన్ని గురువారం మండలంలోని పెంగరగుంట ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హిందీ టీచర్‌తోపాటు పాటు ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ జాతీయ భాష హిందీ ఆవశ్యకతను వివరించారు. తులసీదాస్, రహీం, సూరదాస్, మీరాబాయి, జాన్సీలక్ష్మి హిందీ భాషోద్ధరణకు కృషిచేసిన ప్రాచీన కవులని, ఆ తర్వాత హజారీప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్‌గుప్త, సేథ్ గోవింద్‌దాస్, బెయోహర్ రాజేంద్రసింహ కృషి చేశారని స్మరించారు. హిందీ ప్రాచీన కవుల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: దేశంలో జాతి సమైక్యతకు హిందీ భాష ఎంతగానో దోహదపడుతుందని హెచ్ఎం బాబు రెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి మాట్లాడారు. విద్యార్థులు ఇటుకలతో ఏర్పాటు చేసిన 'హిందీ దివస్' అక్షరాకృతి ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు మీనాక్షి, మాధవన్, వాణిశ్రీ, ఆంజప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె : బాలుర ఉన్నత పాఠశాలలో..

బైరెడ్డిపల్లె : స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్లో హెచ్ఎం విశ్వనాథయ్య ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. హిందీ భాష జాతీయ సమైక్యతకు తోడ్పడుతుందని, ఈ భాషను విద్యార్థులు ఉన్నత భాషగా అభ్యసించాలన్నారు. అనంతరం హిందీ భాషపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో..

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నాగరాజారెడ్డి ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా హిందీ విశ్రాంత ఉపాధ్యాయుడు రామమూర్తి మాట్లాడారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు శ్రీనివాసన్, సుమిత్ర, కవిత, మురళి, దేవదానం, ఈశ్వర్, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

పుంగనూరు: హిందీ భాషా దినోత్సవాన్ని గురువారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో హిందీ అధ్యాపకురాలు స్రవంతి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, దేశంలో హిందీ భాషాకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ హిందీ భాషను కూడా నేర్చుకోవాలని కోరారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదుంలో..



సదుం: హిందీ భాష విశిష్టత వివరిస్తున్న ఉపాధ్యాయులు

సదుం: స్థానిక జెడ్పీ హైస్కూల్లో గురువారం హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని అధికారిక భాషగా గుర్తిస్తూ, పొందుపరచారని ఉపాధ్యాయులు తెలిపారు. అప్పటి నుంచి ఆరోజున హిందీ దినోత్సవంగా పరిగణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీచర్లు మృదులాదేవి, నీరజ, రిజ్వాన్ పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ



పలమనేరు : కరిడిమొడుగులో..



బైరెడ్డిపల్లె : పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీతో పాటు మండలంలో నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. 19 వార్డులో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, కరిడిమొడుగులో సర్పంచ్ హంసవేణి సచివాలయ సిబ్బందితో కలసి పింఛన్లు పంపిణీ చేశారు.

బైరెడ్డిపల్లె : మండలంలో నూతనంగా 383 మందికి మంజూరైన పింఛన్లను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, సర్పంచులు వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, అభినవ్, జగదీష్, భాస్కర్ మొదలి, వైస్ సర్పంచ్ తబ్రాజ్, కో–ఆప్షన్ సభ్యులు ఫైజుల్లా, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: నూతనంగా 508మందికి మంజూరైన పెన్షన్లను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప, పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డితో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. వైస్ ఎంపీపీలు జీడీ బాబు, ఆంజమ్మ, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎంపీడీఓ అబ్దుల్ రహీమ్, ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

సోమల: పార్టీలు, కులమతాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఎంపీపీ ఈశ్వరయ్య, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గంగాధరం తెలిపారు. గురువారం పెద్ద ఉప్పరపల్లె, కందూరులో నూతన పెన్షన్లు పంపిణీ చేసి వారు మాట్లాడారు. అలాగే పొదలగుంటపల్లె, సోమల, వల్లగట్ల, అన్నెమ్మగారిపల్లె సచివాలయాలలో స్థానిక ప్రజాప్రతినిధులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర, సర్పంచులు జయరాం, భారతి, రాజేశ్వరి, మసూద్, సావిత్రమ్మ, ఎంపీటీసీలు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సదుం: మండలంలో రెండవ విడతలో నూతనంగా మంజూరైన 184 పింఛన్లను ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప వారు పంపిణీ చేసి మాట్లాడారు. ఎంపీడీఓ వరప్రసాద్, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ఇమ్రాన్, ప్రకాష్‌రెడ్డి, పుత్రాజు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.